క్లుప్తంగా

పాత పద్ధతిలో వేతనాలు ఇప్పించండి



ఎమ్మెల్యే కన్నబాబుకు వినతి పత్రం అందజేస్తున్న షిఫ్ట్ ఆపరేటర్లు

కాకినాడ రూరల్: విద్యుత్ శాఖ షిఫ్ట్ ఆపరేటర్లకు పాత విధానంలో వేతనాలు ఇప్పించాలని ఎమ్మెల్యే కురసాల కన్నబాబుకు ఆ సంస్థ సిబ్బంది వినతిపత్రం అందజేశారు. 2019 తరువాత చేరిన తమకు 151 జీఓ వల్ల వేతనం తక్కువగా వస్తోందని, తమ సమస్యను అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించాలని షిఫ్ట్ ఆపరేటరు ఆదినారాయణ తదితరులు కోరారు. ఈ అంశాన్ని సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డికి వివరించినట్టు తెలిపారు.

నేమాంలో వైఎస్సార్ పొలంబడి



రైతులకు సూచనలిస్తున్న ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు

కాకినాడ రూరల్: ఖరీఫ్ వరి పైరులో చేపట్టాల్సిన సస్య రక్షణ, ఎరువుల యాజమాన్యంపై రైతులకు ఏరువాక శాస్త్రవేత్తల బృందం అవగాహన కల్పించింది. మండలంలోని నేమాం గ్రామంలో వ్యవసాయాధికారి సత్యనారాయణ అధ్యక్షతన శుక్రవారం వైఎస్సార్ పొలంబడి నిర్వహించారు. ఏరువాక కేంద్రం కో ఆర్డినేటర్, సీనియర్ శాస్త్రవేత్త డాక్టరు సీహెచ్‌వీ నరసింహారావు, శాస్త్రవేత్తలు డాక్టర్ ఏఎస్సార్ శర్మ, డాక్టర్ ఎస్.బాలాజీ నాయక్ పాల్గొని రైతులకు సూచనలిచ్చారు.

ఎరువులు, పురుగుమందుల నిల్వ ఉంచుకోండి

బోట్‌క్లబ్ (కాకినాడ సిటీ): ఖరీఫ్‌లో రైతులకు అవసరమైన అన్ని ఎరువులు, పురుగుమందులు ఆర్బీకేల్లో అందుబాటులో ఉంచుకోవాలని జేడీ ఎస్.విజయకుమార్ అన్నారు. జిల్లాలోని వ్యవసాయశాఖ ఏడీఏతో శుక్రవారం టెలికాన్ఫెరెన్స్ నిర్వహించారు. ఏడీఏ పరిధిలో ఎరువులు, పురుగు మందులు లభ్యతను అడిగి తెలుసుకున్నారు. అవసరం మేరకు ఇండెంట్ పెట్టుకోవాలన్నారు. రైతులకు మాత్రం ఇబ్బంది లేకుండా వారు నమోదు చేసుకున్న 48 గంటల లోపు వారికి అందించే ఏర్పాట్లు చేయాలన్నారు. రైతు మిత్ర గ్రూపులకు రుణాలు ఇప్పించేందుకు ప్రతి ఏడీఏ బ్యాంకు అధికారులతో సమావేశం కావాలన్నారు.

సొంతింటి కల సాకారం చేసుకోవాలి



లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్న నాయకులు, అధికారులు

కరప: పేదల సొంతింటి కల సాకారం చేయాలన్న సీఎం జగన్ సంకల్పం మేరకు అర్హులందరికీ ఇళ్ల స్థలాలకు పట్టాలిచ్చామని, లబ్ధిదారులు త్వరగా గృహనిర్మాణాలు చేపట్టాలని ఎంపీపీ పెంకే శ్రీలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు యాళ్ల సుబ్బారావు సూచించారు. స్థానిక పంచాయతీ సమావేశ హాలులో సర్పంచ్ సాదే ఆశాజ్యోతి అధ్యక్షతన శుక్రవారం కరపలోని రెండో లేఅవుట్ లబ్ధిదారులకు ఈ మేరకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. రెండో లేఅవుట్‌లో 130 మందికి ఎమ్మెల్యే కన్నబాబు గృహ రుణాలు మంజూరుచేయించారని, వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. హౌసింగ్ ఏఈఈ ఎస్.రాంబాబు మాట్లాడుతూ లబ్ధిదారులకు రూ.1.8 లక్షల చొప్పున గృహ రుణం వస్తుందని, సిమెంట్, ఇసుక, ఇనుము సిద్ధంగా ఉన్నాయని, బిల్లులు కూడా వెంటనే మంజూరు చేస్తామని తెలిపారు. వైస్ ఎంపీపీ పాట్నీడి భీమేశ్వరరావు, తహసీల్దార్ పి.శ్రీనివాసరావు, ఉపసర్పంచ్ భోగిరెడ్డి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం స్వాధీనం



కాకినాడ రూరల్: మండలంలోని సూర్యారావుపేట బీచ్‌లో గుర్తు తెలియని వ్యక్తి మృత దేహాన్ని స్థానికులు శుక్రవారం గుర్తించారు. తిమ్మాపురం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సుమారు 45 నుంచి 50 ఏళ్ల మధ్య వయసు గలిగిన వ్యక్తి న్యూ ఎన్టీఆర్ బీచ్‌కు కొట్టుకురావడంతో స్థానికులు గుర్తించారు. వీఆర్వో ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని జీజీహెచ్‌కు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై షరీఫ్ తెలిపారు. మృతుడు ప్యాంట్, గళ్ళ షర్టు ధరించి ఉన్నట్టు ఆయన తెలిపారు. వివరాలు కోసం తిమ్మాపురం పోలీసు స్టేషన్ నంబరు 0884 2306332కు ఫోన్ చేయవచ్చని ఆయన కోరారు.

శ్రమ ఫలితమే స్వచ్ఛతలో రెండోస్థానం

- పురపాలకశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్
- పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ
- పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యేలు, కమిషనర్



పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేస్తున్న మంత్రి ఆదిమూలపు సురేష్. చిత్రంలో ఎంపీ గీత, ఎమ్మెల్యేలు ద్వారంపూడి, కన్నబాబు తదితరులు

కాకినాడ: పారిశుధ్య కార్మికుల శ్రమ ఫలితంగానే ఇండియన్ స్మార్ట్ సిటీ అవార్డ్స్- 2022లో శానిటేషన్ విభాగంలో కాకినాడ రెండో స్థానంలో నిలిచిందని పుర పారిపాలన, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. ఇందుకు కారణమైన వెయ్యిమంది పారిశుధ్య కార్మికులకు స్థానిక డి కన్వెన్షన్‌లో వైఎస్సార్ సీపీ తరఫున దుస్తులు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి సురేష్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల సంక్షేమానికి సీఎం జగన్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. ఎంపీ వంగా గీత మాట్లాడుతూ ఈ నెల 28న రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము నుంచి అవార్డు అందుకోనున్న సందర్భంగా ఇందుకు కారణమైన పారిశుద్ధ్య కార్మికులు ప్రత్యేక అభినందనీయులన్నారు. ఎమ్మెల్యే ద్వారంపూడి మాట్లాడుతూ తమ ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా ప్రజారోగ్య పరిరక్షణలో కీలక బాధ్యత వహించే పారిశుద్ధ్య కార్మికుల కృషి, శ్రమ, ఫలితంగానే ఈ అవార్డు దక్కిందన్నారు. రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు మాట్లాడుతూ కార్మికుల సేవలు వెలకట్టలేనివన్నారు. వీరి సేవలను ప్రభుత్వం ఎల్లప్పుడు గుర్తుంచుకుంటుందన్నారు. కమిషనర్ సీహెచ్ నాగనరసింహారావు మాట్లాడుతూ క్లీన్ ఆంధ్రప్రదేశ్ ద్వారా హూపర్ టిప్పర్ వాహనాలను సమకూర్చడం వల్ల పారిశుద్ధ్య కార్మికులు మరిన్ని మెరుగైన సేవలు అందించగలుగుతున్నారన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, వైఎస్సార్ సీపీ నగరాధ్యక్షురాలు సుంకర శివప్రసన్న, డిప్యూటీ మేయర్లు చోడిపల్లి ప్రసాద్, మీసాల ఉదయ్‌కుమార్, నగరపాలక సంస్థ కార్యదర్శి ఏసుబాబు, ఎంహెచ్‌వో డాక్టర్ పృథ్వీ చరణ్, పెద్ద సంఖ్యలో కార్మికులు, పార్టీ నాయకులు హాజరయ్యారు.

అభివృద్ధి పనులకు శ్రీకారం

వివిధ అభివృద్ధి పనులకు మంత్రి సురేష్ శుక్రవారం శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి సమకూర్చిన రెండు బస్సులను మంత్రి ప్రారంభించారు. రూ.63 లక్షలతో నిర్మించిన మార్కెట్ సముదాయాన్ని ఆయన ప్రారంభించారు. రూ.1.2 కోట్ల వ్యయంతో రాగంపేట ప్రాంతంలో ప్రతిపాదించిన కమ్యూనిటీ హాలు నిర్మాణం, రూ.1.95 కోట్లతో శారదాదేవి ఆలయం ప్రాంతంలో ఫ్లై ఓవర్ సమీపంలో చేపట్టనున్న ఆధునీకరణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. బాలాజీచెరువు వద్ద అంబేద్కర్ హాస్టల్‌లో రూ.కోటితో ప్రతిపాదించిన అదనపు వసతులకు కూడా మంత్రి శ్రీకారం చుట్టారు.

సంక్షేమంతో ప్రజల్లో ఆనందం

- ఎమ్మెల్యే కురసాల కన్నబాబు
- 50వ డివిజన్‌లో గడప గడపకూ



సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే కురసాల కన్నబాబు

కాకినాడ రూరల్: రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న నవరత్న, సంక్షేమ పథకాలతో ప్రజల్లో ఆనందాలు వెల్లివిరుస్తున్నాయని ఎమ్మెల్యే కురసాల కన్నబాబు పేర్కొన్నారు. గడప గడపకూ మన ప్రభుత్వంలో భాగంగా కాకినాడ అర్బన్ 50వ డివిజన్‌లో శుక్రవారం మాజీ కార్పొరేటర్ ఐ.శ్రీను ఆధ్వర్యంలో మళ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే కన్నబాబు విజయం సాధించాలని కోరుతూ సర్వమత ప్రార్థనలు జరిపించారు. అనంతరం కన్నబాబు ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరిస్తూ, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు వర్ధినీడి సుజాత, 49వ డివిజన్ నాయకులు కడియాల చిన్న, పాలిక రమణ తదితరులు పాల్గొన్నారు.

విశ్వేశ్వరయ్యకు ఘన నివాళులు



మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి నివాళులర్పించిన అధికారులు

కాకినాడ సిటీ: జిల్లా పరిషత్ ఇంజినీర్లు మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని శుక్రవారం నిర్వహించారు. ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. జెడ్పీ సీఈవో ఎ.రమణారెడ్డి, కాకినాడ పీఆర్ డివిజన్ ఈఈ బీవీఎస్ మూర్తి, పీఐయూ డివిజన్ ఈఈ బి.సుబ్బారాజు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు కె.వెంకటేశ్వర్లు, ఎన్ఎస్‌బీ సత్తిరాజు, ఎంబీ మోహన్‌రెడ్డి, దేవకి, పి.రామకృష్ణ, ఎస్.వెంకటేశ్వరరావు, సీహెచ్ రాజు, ఏఈఈలు, సిబ్బంది పాల్గొన్నారు. పంచాయతీరాజ్‌లో దీర్ఘకాలంగా పని చేసి పదవీ విరమణ చేసిన ఇంజినీర్లు ఎస్‌వీఆర్‌కే సత్తిబాబు, ఏవీ కృష్ణ, పి రామానుజరావు, పీవీ శాస్త్రి, బుల్లెబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

విశ్వేశ్వరయ్యను ఆదర్శంగా తీసుకోవాలి

బోట్‌క్లబ్: నేటి యువ ఇంజినీర్లు మోక్షగుండం విశ్వేశ్వరయ్యను ఆదర్శంగా తీసుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ మలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా శుక్రవారం కాకినాడ ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ కార్యాలయం ఆవరణలో ఉన్న ఆయన విగ్రహానికి పూలదండలు వేశారు. విశ్వేశ్వరయ్య నాణ్యతలో ఎక్కడా రాజీ లేకుండా ఎన్నో నిర్మాణాలు చేశారన్నారు. జగనన్న కాలనీలో జరిగే పనుల్లో నాణ్యతతో చేసే విధంగా ప్రతీ ఉద్యోగి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ చౌదరి, ఏఈలు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టులలో విశ్వేశ్వరయ్య పాత్ర కీలకం

బాలాజీచెరువు: హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టుల నిర్మాణంలో భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య పాత్ర కీలకమని జేఎన్‌టీయూకే ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీర్ కాకినాడ లోకల్ సెంటర్, ఫుడ్ టెక్నాలజీ విభాగాధిపతి డాక్టర్ మాలోతు రమేష్ అధ్యక్షతన 56వ ఇంజినీర్స్ డే వేడుకలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ కృష్ణప్రసాద్ విశ్వేశ్వరయ్య సేవలను వివరించారు. డీఈ డాక్టర్ బాలకృష్ణ, ఆర్అండ్‌డీ డైరెక్టర్ రవీంద్ర, చీఫ్ ఇంజినీర్ శ్రీనివాసులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

నన్నయ ఎంఎస్ఎన్ పీజీ సెంటర్‌లో..

కాకినాడ రూరల్: అచ్చంపేట జంక్షన్ వద్ద నన్నయ వర్సిటీ ఎంఎస్ఎన్ పీజీ సెంటర్‌లో కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో ఇంజినీర్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత రత్న మోక్ష గుండం విశ్వేశ్వరయ్య చిత్ర పటానికి ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఎం.పోచయ్య, ప్రసాద్, నదీమ్, జ్యోతి కిరణ్, హారిక, తదితరులు నివాళులర్పించారు. అలాగే రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంజినీర్స్ డేలో భాగంగా విద్యుత్ శాఖ విశ్రాంత ఎస్ఈ అడ్డాల వీరభద్రరావును, సివిల్ ఇంజినీరు వంక అరుణరేఖలను సన్మానించారు. అడబాల రత్నప్రసాద్, ఎస్.శ్రీనగేష్, డాక్టరు అడ్డాల సత్యనారాయణ, జేఎన్‌టీయూకే ప్రొఫెసర్ ఆలపాటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవం

కాకినాడ రూరల్: సర్పవరం జంక్షన్‌లో బోట్‌క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో జేఎన్‌టీయూకే న్యాయ విభాగ ప్రొఫెసర్ డాక్టరు ఆలపాటి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రజల అభిప్రాయానికి విలువ ఇవ్వడమే ప్రజాస్వామ్యం అన్నారు. అడబాల రత్నప్రసాద్, డాక్టరు అడ్డాల సత్యనారాయణ, శ్రీనగేష్, చింతపల్లి సుబ్బారావు, పార్థసారధి తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌ఐవీపై అవగాహనకు యువ సమ్మేళనం

కాకినాడ క్రైం: హెచ్‌ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహనకు 'యువసమ్మేళనం' పేరుతో కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు డీఎంహెచ్‌వో డాక్టర్ నరసింహ నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రణాళిక కోసం లెప్రసీ, ఎయిడ్స్, టీబీ కంట్రోల్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. డిగ్రీ విద్యార్థులకు నిర్వహించే ఈ పోటీలలో గెలుపొందిన వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు పంపుతామన్నారు. ఈ నెల 23న మారథాన్ నిర్వహించి మొదటి బహుమతిగా రూ.10 వేలు, రెండో బహుమతిగా రూ.7 వేలు, మూడో బహుమతిగా రూ.5 వేలు, మరో ఏడుగురికి రూ.వెయ్యి చొప్పున ప్రోత్సాహక బహుమతులు ఇస్తామని తెలిపారు. డ్రామా, రీల్ మేకింగ్, క్విజ్ పోటీలను సైతం నిర్వహిస్తామని డీఎంహెచ్‌వో పేర్కొన్నారు. వివరాలకు 89196 42248 నంబరుకు ఫోన్ చేసి జిల్లా క్రీడా ప్రాధికార అధికారిని సంప్రదించాలని డీఎంహెచ్‌వో కోరారు. రిజిస్ట్రేషన్లు గడువు ఈ నెల 22వ తేదీ సాయంత్రం 5 గంటల తర్వాత ముగుస్తుందని అన్నారు.

అదనపు జిల్లా జడ్జిలుగా పదోన్నతులు

కాకినాడ లీగల్: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో పలువురు సీనియర్ సివిల్ జడ్జిలను పదోన్నతిపై అదనపు జిల్లా జడ్జిలుగా బదిలీ చేస్తూ హైకోర్టు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. కాకినాడ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి ఎస్.శ్రీనివాసరావును పదోన్నతిపై కొవ్వూరు 9వ అదనపు జిల్లా జడ్జిగా నియమించారు. రాజమహేంద్రవరం 8వ అదనపు జిల్లా జడ్జి పీఆర్ రాజీవ్ బదిలీపై రాజమహేంద్రవరం ఒకటో అదనపు జిల్లా జడ్జి కోర్టుకు వెళ్లారు. ఆయన స్థానంలో తెనాలి ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వై.బెన్నయ్య నాయుడు పదోన్నతిపై రాజమహేంద్రవరం 8వ అదనపు జిల్లా జడ్జిగా నియమించారు. పెద్దాపురం సీనియర్ సివిల్ జడ్జి టి.ఎన్.సరస్వతి పదోన్నతిపై నెల్లూరు 5వ అదనపు జిల్లా జడ్జిగా నియమించారు. గుంటూరు జిల్లా న్యాయసేవాధికార సంస్థ సెక్రటరీ జి.చంద్రమౌళేశ్వరికి పదోన్నతిపై పెద్దాపురం ఏడో అదనపు జిల్లా జడ్జిగా నియమించారు.

అమ్మోనియా నిర్వహణపై సదస్సు



ఫ్యాక్టరీ సిబ్బందికి అమ్మోనియా వ్యవస్థపై సూచనలిస్తున్న రాష్ట్ర కర్మాగారాల శాఖ డైరెక్టర్ చంద్రశేఖర్ వర్మ

బాలాజీచెరువు: కర్మాగారాల్లో భద్రతా పరమైన చర్యల్లో భాగంగా అమ్మోనియా వ్యవస్థ నిర్వణపై రాష్ట్ర కర్మాగారాలశాఖ, జేఎన్‌టీయూకే ఐఐఐపీటీ సంయుక్తంగా ఒక్కరోజు శిక్షణ నిర్వహించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర కర్మాగారాల శాఖ డైరెక్టర్ డి.చంద్రశేఖర వర్మ హాజరై కర్మాగారాల్లో భద్రతకు తీసుకోవలసిన జాగ్రత్తలు, మెళకువలు వివరించారు. ఐఐపీటీ డైరెక్టర్ ప్రొఫెసర్ మురళీకృష్ణ జేఎన్‌టీయూకేలో అందిస్తున్న కోర్సుల్లో డిగ్రీ, పీజీ విభాగాల్లో భద్రత ఒక పాఠ్యాంశంగా ఉందని, భవిష్యత్‌లో పరిశ్రమలకు అవసరమైన భద్రతా అంశాలకు సంబంధించి కర్మాగారాల శాఖతో కలిసి మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అమ్మోనియా సేఫ్టీకి సంబంధించి వివిధ అంశాలపై సేఫ్టీ కన్సల్టెంట్ విద్యాసాగర్, డానిపోస్ కంపెనీ ఇంజినీర్ యువరాజ్ వర్క్ పర్మిట్ సిస్టమ్‌పై, ఎస్ఎఫ్‌సీఎల్ హెడ్ మొహంతి భద్రతపై సూచనలిచ్చారు. అనంతరం దేవీ పిషరీస్ సంస్థ అమ్మోనియా లీక్‌పై మాక్ డ్రిల్ నిర్వహించగా కర్మాగారాల శాఖ డైరెక్టర్ డి.చంద్రశేఖర్ పలు కంపెనీల సిబ్బందికి శిక్షణ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ కేవీ రమణ, దేవి పిషరీష్ చీఫ్ ఇంజినీర్ కె.వర్మ, ఫ్యాక్టరీస్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ డి.రాధాకృష్ణ, వివిధ కంపెనీల సిబ్బంది పాల్గొన్నారు.

18 నుంచి గణపతి మహోత్సవాలు

కాకినాడ కల్చరల్: స్థానిక సూర్యకళామందిర్‌లో శ్రీరామసమాజం ఆధ్వర్యంలో ఈ నెల 18 వ తేదీ నుంచి 27వ తేదీ వరకు పది రోజుల పాటు గణపతి సంగీత హరికథా మహోత్సవాలు నిర్వహించనున్నట్టు సమాజం కార్యదర్శి మునుగంటి వెంకట్రావు తెలిపారు. 18వ తేదీ సంగీత విద్వాంసురాలు పెద్దాడ సూర్యకుమారి శిష్యులు బృందగానం చేస్తారు. అనంతరం తెనాలికి చెందిన మెగిలిచర్ల నాగమణి భాగవతార్ హరికథా గానం, 19న చెన్నైకు చెందిన ధనశ్రీ,పావని సోదరీమణుల గాత్ర కచేరి, 20న ఎస్.ఎం.సుభానీ మాండలిన్ కచేరి, 21న వివేక్ మొజికులమ్ గాత్ర కచేరి, 22న శ్వేతా ప్రసాద్ గాత్రకచేరీ, 23న లలిత సంగీత విభావరి ఉంటుందన్నారు. 24న కొమ్మాజ్యోశ్యుల అలేఖ్య గాత్ర కచేరి, అనంతరం జొన్నలగడ్డ సత్యశ్రీరామ్ గాత్ర కచేరి ఉంటుందన్నారు. 25న గండూరి నాగేశ్వరశర్మ గాత్ర కచేరి, అనంతరం మహాదేవన్ శ్రీరామ్ గాత్ర కచేరీ, 26వ తేదీ ఎస్వీ ఇందిర గాత్ర కచేరి, అనంతరం ఎం.సింహాచలం శాస్త్రి భాగవతార్ హరికథాగానం ఉంటుందన్నారు. 27న ఎం.శివరామ్, రఘురామ్ గాత్ర కచేరి, అనంతరం హరికథాగానం ఉంటుందన్నారు.

విద్యతో పాటు క్రీడలకూ ప్రాధాన్యం



క్రీడా పతాకానికి వందనం చేస్తున్న నాయకులు, అధికారులు

కరప: పాఠశాల స్థాయి నుంచే విద్యతో పాటు క్రీడలకూ ప్రాధాన్యం ఇచ్చి తర్ఫీదు పొందితే మంచి భవిష్యత్ ఉంటుందని జెడ్పీటీసీ సభ్యుడు యాళ్ల సుబ్బారావు పేర్కొన్నారు. స్థానిక నక్కా సూర్యనారాయణమూర్తి జెడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మండల స్థాయి స్కూల్ గేమ్స్‌ను ఆయన ఎంపీపీ పెంకే శ్రీలక్ష్మి, వైస్ ఎంపీపీ పాట్నీడి భీమేశ్వరరావు, సర్పంచ్ సాదే ఆశాజ్యోతిలతో కలసి ప్రారంభించారు. రెండు రోజుల పాటు జరగనున్న ఈ పోటీల్లో 14 నుంచి 17 ఏళ్ల బాలురు, బాలికలకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, త్రోబాల్, బ్యాడ్మింటన్, షటిల్ బ్యాడ్మింటన్, యోగ, టెన్నికాయిట్, అథ్లెటిక్స్‌లో పోటీలు నిర్వహించి, జిల్లా స్థాయి పోటీలకు జట్లను ఎంపికచేస్తామని పీడీ కె.శ్రీనివాసరావు తెలిపారు. ముందుగా జెడ్పీటీసీ సుబ్బారావు క్రీడాపతాకాన్ని ఆవిష్కరించారు. ఉప సర్పంచ్ భోగిరెడ్డి సూర్యనారాయణ, ఎంఈఓ-2 పి.సత్యనారాయణ, హెచ్ఎం యు.లీలామనోహర్, జిల్లా స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి బీవీఎస్‌వీ ప్రసాద్, పీడీలు కె.నాగు, వి.చాందినీ శిరీష, వై.సువర్చలాదేవి, డి.లక్ష్మికుమారి, వైఎస్సార్‌సీపీ నాయకులు సాదే లోహిదాస్, నక్కా సత్తిబాబు, కె.వీర్రాజు పాల్గొన్నారు.

గిరిజన పక్షపాతి సీఎం జగన్

రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు శంకర్‌నాయక్

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): గిరిపుత్రుల ఆరాధ్య దైవంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చరిత్రలో నిలచిపోతారని రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు వడిత్య సోమ శంకర్‌నాయక్ పేర్కొన్నారు. జిల్లాలోని గిరిజన గ్రామాల్లో రెండు రోజుల పర్యటనకు వచ్చిన ఆయన జేఎన్‌టీయూకే అతిథి గృహంలో మాట్లాడుతూ విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యమిస్తూ గిరిజన ప్రాంతాలకు అన్ని విధాలా సహకరిస్తున్నారన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ఆదివాసీలకు మేలు జరుగుతుందని, గతంలో జాతీయ ఎస్టీ కమిషన్ ఉండేదని, సీఎం జగన్ చొరవతో రాష్ట్ర కమిషన్ ఏర్పాటు చేసి గిరిజన సంక్షేమానికి కృషి చేశారన్నారు.

మేనేజ్‌మెంట్ స్కూల్స్‌కు ఏఏసీఎస్‌బీ గుర్తింపు అవసరం

బాలాజీచెరువు: జేఎన్‌టీయూకేకు అనుబంధంగా ఉన్న ఎంబీఏ మేనేజ్‌మెంట్ స్కూల్స్‌కు ఏఏసీఎస్‌బీ (అసోషియేషన్ టు అడ్వాన్స్ కాలేజియేట్ స్కూల్స్ ఆఫ్ బిజినెస్) గుర్తింపు ఉండాలని జేఎన్‌టీయూకే రెక్టార్ కేవీ రమణ పేర్కొన్నారు. జేఎన్‌టీయూకేలో శుక్రవారం వర్సిటీ అనుబంధ కళాశాలల ఎంబీఏ విభాగాధిపతులతో ఆయన సమీక్షించారు. ఈ గుర్తింపు ద్వారా ప్రపంచ స్థాయిలో కళాశాలకు ప్రాధాన్యంతో పాటు 100 శాతం ఉపాధి అవకాశాలు ఉంటాయని, విదేశీ విద్యార్థులు అధిక సంఖ్యలో ఇక్కడి మేనేజ్‌మెంట్ స్కూల్స్‌కు వస్తారన్నారు. స్పెయిన్ దేశ బార్సిలోనియా రోమన్ లల్లా వర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ కార్లోస్ మాస్లోరేస్ ఏఏసీఎస్‌బీ అర్హత ఎలా సంపాదించాలో అవగాహన కల్పించారు. మేనేజ్‌మెంట్ డైరెక్టర్ కృష్ణమోహన్, విదేశీ వర్సిటీల సలహాదారు డాక్టర్ షేక్ సులేమాన్, డాక్టర్ బాల, గ్రేస్ పాల్గొన్నారు.

గర్భిణుల వివరాల నమోదు తప్పనిసరి



సమావేశంలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో డాక్టర్ నరసింహ నాయక్

కాకినాడ క్రైం: ప్రతి గర్భిణి వివరాలు ఆర్‌సీహెచ్ వెబ్ పోర్టల్‌లో నమోదు కావాలని డీఎంహెచ్‌వో డాక్టర్ నరసింహ నాయక్ సంబంధిత అధికారులకు సూచించారు. శుక్రవారం డీఎంహెచ్ఓ కార్యాలయంలో ఈ మేరకు పునరుత్పత్తి, శిశు ఆరోగ్య (ఆర్‌సీహెచ్, ఎంసీహెచ్) లక్ష్యాల సాధనపై సమావేశం నిర్వహించారు. నూరు శాతం ఆర్‌సీహెచ్ లక్ష్యాల సాధన పోర్టల్‌లో నమోదు కోసం గ్రామ స్థాయి నుంచి జాతీయ స్థాయికి సంబంధిత అంశాలను చేర్చేందుకు జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ రత్నకుమార్ అధ్యక్షతన ప్రత్యేక కమిటీని నియమించినట్లు డీఎంహెచ్‌వో తెలిపారు. ఎంఎల్‌హెచ్‌పీలు వారి ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న హైరిస్క్ గర్భిణుల ఆరోగ్య స్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు.

సోలార్ ప్లాంట్‌తో రూ.10 లక్షల ఆదా

ఓఎన్‌జీసీ ఈడీ రత్నేష్‌కుమార్



సోలార్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఓఎన్‌జీసీ ఈడీ రత్నేష్‌కుమార్

కాకినాడ రూరల్: కాకినాడ ఓఎన్‌జీసీ ఈస్టర్న్ ఆఫ్‌షోర్ అసెట్ బేస్ నూతనంగా ఏర్పాటు చేసిన వన్ మెగావాట్ సోలార్ ప్లాంట్ ద్వారా ప్రతి నెల ఓఎన్‌జీసీకి రూ.10 లక్షలు ఆదా అవుతున్నాయని ఈడీ రత్నేష్‌కుమార్ తెలిపారు. కాకినాడ వాకలపూడి గ్రామంలో శుక్రవారం ఈ ప్లాంట్‌ను ప్రారంభించారు. కార్యక్రమానికి బేస్ హెడ్ శ్రీనివాస్ అధ్యక్షత వహించగా ఈడీ రత్నేష్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఓఎన్‌జీసీ సెక్షన్ హెడ్స్‌తో పాటు పలువురు ఓఎన్‌జీసీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ఈవోల వద్ద ఆలయ, సత్రాల సమాచారం ఉండాలి

బోట్‌క్లబ్: దేవాలయాలు, సత్రాలకు సంబంధించిన పూర్తి డేటా సంబంధిత ఈవోల వద్ద ఉండాలని దేవదాయశాఖ డివిజన్ ఇన్‌స్పెక్టర్ వడ్డి ఫణికుమార్ అన్నారు. కాకినాడ డివిజన్‌లోని ఈవోలతో శుక్రవారం తన కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. దేవదాయశాఖ గతంలో ఇచ్చిన ఫారం -1లో ఈ వివరాలు నమోదు చేయాలన్నారు.

సీనియర్ న్యాయవాది ప్రతాప్ కుమార్ మృతి



కాకినాడలీగల్: కాకినాడ బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది కరకవలస ప్రతాప్‌కుమార్ మృతి చెందారు. ప్రతాప్‌కుమార్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధ పడుతు శుక్రవారం రాత్రి మృతి చెందారు. ప్రతాప్‌కుమార్ మృతికి బార్ అధ్యక్షుడు, జనరల్ సెక్రటరీలు విశ్వేశ్వరరావు, శ్రీనివాస్, కమిటీ సభ్యులు, న్యాయవాదులు, ప్రముఖులు సంతాపం తెలిపారు.